# బాబోయ్ బడికెళ్ళను

## గురజాడ శోభాపేరిందేవి

**టీచర్ని చూస్తే చాలు వెన్నులోనుంచి వణుకు. జవాబు తెలిసినా గొంతు భయంతో పెగలకపోవడం! క్లాసుమేట్స్ ఎవర్ని చూసినా తన వస్తువులెత్తుకు పోయేలాగ తోచడం! అందుకే లహరిమంచి విద్యార్థిని కాలేక పోయింది.**

"అమ్మా! అమ్మా!" పిలుస్తూ వచ్చాడు మా అబ్బాయి పవన్.

వంట గదిలో హడావుడిగా కూరతరుగుతున్న నేను పవన్ గొంతులోని గాభరాకి వెనక్కి తిరిగి "ఏం నాన్నా?" అని అడిగాను.

"అమ్మా! నేను గుంజీళ్ళు తీస్తున్నాను చూడు" అంటూ తన చిన్న చేతుల్తో మరింత చిన్న చెవులు పట్టుకుని వన్ త్రీసిక్స్ నైన్ అంటూ గుంజీలు తీయసాగాడు.

అది చూసిన నా తల్లి మనసు విలవిల్లాడి పోయింది.

గబుక్కున వాడిని దగ్గరికి తీసుకుని "ఎందుకమ్మా గుంజీలు తీస్తున్నావు?" అని అడిగాను.

"అల్లరి చెయ్యవద్దన్నా చేసానుగా అందుకు!

ఇంక పుస్తకాలు చింపను గోడమీద రాయను.

పెన్నుతో రాయను. ఇసకలో ఆడను" అన్నాడు అల్చిప్పల్లాంటి కళ్ళెత్తి నావైపు చూస్తూ!

"సర్లే! నువ్వు ఆ పనులన్నీ చేసినందుకు గుంజీలు ఎన్ని తీసినా లాభంలేదు నీకు సరైన పనిష్మెంట్ అది కాదు" అన్నాను నవ్వి!

"నాన్న ఎర్రసిరా పెన్ను టేబుల్‌మీద పెట్టి ఉంటే తీసుకున్నాను నువ్వు చదివే పుస్తకమ్మీదమ్మాయికి దాంతో బొట్టు పెట్టాను. అప్పుడు నాన్న నావైపు కోపంగా చూసేసరికి ఇలాగే గుంజీలు తీసాను. అప్పుడు నాన్నా నాతో అన్నారు నాకు మంచి పనిష్మెంట్ అది కాదుట! ఇవాళ్టి నుండి నన్ను స్కూలికి పంపడంట! అమ్మా నాకా పనిష్మెంటొద్దని నాన్నకి చెప్పమ్మా!"

నేను ఉలిక్కిపడ్డాను.

"స్కూల్లో చేర్పడం అంటే పిల్లలకి పనిష్మెంట్ ఇవ్వడమా?"

నా మనసెటెటో సంచరిస్తోంది.

ఏవేవో జ్ఞాపకాలను పోగుచేసుకుంటోంది.

నా ఆలోచనలను అణిచేస్తూ పవన్.

"స్కూల్లో టీచర్లు కొడ్తార్ట! బెంచీమీద నుంచోపెడ్తార్ట!

క్లాసు పిల్లలు పలకల్తో కొడతారుట. బలపాలు లాక్కుంటారుట!

బాబోయ్ నేను బడికెళ్ళను..." చెప్పుకుపోతున్నాడు.

కరిగిపోయిన బాల్యం కళ్ళముందుకొస్తోంది.

"లహరీ! పవన్‌ని త్వరగా తయారుచెయ్యి స్కూలు టైమ్ అవుతోంది. వాడిని దించేసి నేను ఆఫీసుకు వెళ్తాను" అన్నారు. మా ఆయన అటుగా వచ్చి!

అంతే! నా ఆలోచనలెగిరిపోయాయి.

'టైమైపోతోంది! కాని ఆలస్యంగా మెలుకువ రావడంవల్ల పని మనిషి ఎగ్గొట్టినందుకు అంట్లు తోమి పాచిపని చేసుకున్నందువల్ల ఇవాళన్నీ ఆలస్యమైపోతున్నాయి. లాభంలేదు. కూరచేసే టైమ్ లేదు. వడియాలు వేయించక తప్పదు అనుకుంటూ వడియాల డబ్బా తీసాను.

వడియాల పనయ్యాక అన్నీ డైనింగ్ టేబుల్ మీద సర్ది పవన్‌ని తయారుచేసాను. హడావిడిగా తిన్నారిద్దరూ!

శ్వేత నీలం చొక్కాని ముదర నీలం నిక్కర్‌లో టక్ చేసుకుని టై కూడా కట్టుకున్న పవన్ ఎంత ముద్దొస్తున్నాడో!

కాని వాడి కళ్ళలోంచి నీళ్ళు కార్తున్నాయి.

ముఖం బాగా ఎర్రబడి ఉంది.

పవన్‌ని దగ్గరికి తీసుకుని ధయిర్యం చెప్పాలనుంది.

కాని వాడికి స్కూల్ టైమవుతోంది.

ఆయనకీ, నాకు ఆఫీసు టైమవుతోంది.

నాకు వాళ్ళిద్దరితో కలిసి బడికెళ్ళాలనుంది.

కాని నాస్నానమే కాలేదివాళ!

రెండుముద్దలు తిని రెండుబస్సులొకదాని తర్వాతొకటెక్కి వెళ్తే కాని ఆఫీసులో పడను!

అందుకే బలి పశువులాగ వెళ్తున్న బాబుకి బాధగా టాటా చెప్పి నా స్నాన పానాల్లో పడ్డాను.

ఆఫీసుకెళ్ళి హాజరేసి అందరి వైపు చూసి పలకరింపుగా నవ్వి సీట్లో పడ్డాను.

వేళ్ళని కళ్ళని టైప్ చేసే పనిలోపెట్టాను.

కాని మనసు మాత్రం గతం తలుపుల గొళ్ళాలు తీస్తోంది.

* * *

సూర్యుడు పక్క దిగి చాలాసేపైంది.

పక్షులూ పక్కలు దులుపుకుని పయనమైపోతున్నాయి.

కాని లహరింకా పక్కదిగలేదు.

చీకటిలోనే నిద్రలేస్తుందా చిన్న పిల్లరోజూ!

తనకిటూ అటూ పడుకునే అమ్మానాన్నల్ని లేపుతుంది.

నిద్రలేపి నందుకు చికాకు పడుతూ కళ్ళు విప్పినా కాంతిపుంజంలాంటి కూతురి ముఖంచూసి కోపం మరచి ముద్దు లిస్తారు వాళ్ళు

కిలకిల్లాడుత్తూ వాళ్ళని మాటల్లో పెడుతుంది.

ఆటలాడిస్తుంది.

కాని ఇవాళింత ప్రొద్దెక్కినా లేవడంలేదు. నిజానికి లహరికి మెలుకువొచ్చి చాలాసేపే అయింది.

కాని ఆపాపకి పక్క దిగాలని లేదు.

నిన్న ప్రొద్దున్నే జరిగిన సంఘటన ఆ చిన్న మనసులో చెరగని ముద్రవేసింది.

నిన్న అలవాటుగా ప్రొద్దున్నే లేచింది.

తల్లిదండ్రుల్ని లేపింది.

వాళ్ళు లేవలేదు కాని తిట్టారు 'నోరు మూసుకుపడుకో' అని!

లహరి లెక్క చెయ్యలేదు.

దాంతో తల్లి లేసి ఓ దెబ్బేసింది.

ఊహించని ఆ పరిణామానికి ఉలికిపడింది లహరి మనసు.

'తమ్ముడికి మెలుకువొస్తుందన్న జ్ఞానమైనా లేకుండా ఏమిటే ఆ అల్లరి?" అని కూడా అంది అమ్మ.

"మెలుకువొస్తే ఏం? తెల్లారాక పడుకోడం ఏమిటి?" అన్న ప్రశ్న ఆమె మనసులో కలిగినా అడిగే ధయిర్యం చెయ్యలేదు.

లహరి గమనిస్తూనే ఉంది ఇంట్లోకి తమ్ముడొచ్చాక జరుగుతున్న మార్పుని! అమ్మ నాన్నా తమ మధ్య తనని పడుకోవద్దంటున్నారు.

నోరు తెరిస్తే చాలు "హుష్! అరవకు తమ్ముడు లేస్తాడు" అంటున్నారు.

ఎప్పుడు చూసినా తమ్ముణ్ణే ముద్దు పెట్టుకుంటున్నారు.

ఎప్పుడూ తమ్ముడి గురించే మాట్లాడుకుంటున్నారు.

లహరి గదిలోంచి వచ్చేస్తూ ఉయ్యాల్లోని బాబువైపు చూసింది

వాడు బోసిగా నవ్వాడు

అంతే! లహరికి కోపం వచ్చేసింది.

చటుక్కున చెయ్యెత్తి వాడిమీదో దెబ్బేసింది.

వాడు క్యారుమన్నాడు.

లహరి వీపు తండ్రి చేత వాయించబడింది.

నిన్నంతా ఆ విషయం గురించే ఆలోచిస్తూ ముభావంగా ఉండిపోయింది.

కాని అమ్మా నాన్నా అలా ఎందుకున్నావని అడగలేదు.

కనీసం పలకరించే ప్రయత్నం చెయ్యలేదు.

లహరికి తను ఇసకలో కట్టుకున్న ఇల్లు గుర్తొచ్చింది.

గబుక్కున లేచి కిటికీ కున్న కర్టెన్ పక్కకుతీసి చూసింది.

ఆమె కట్టుకున్న ఇల్లు కూలిపోయింది.

ఏడుపొచ్చింది. లహరికి!

తలగడలో దూరిపోయి ఏడవసాగింది.

"లహరీ! లహరీ!" వంటింట్లోంచి కాబోలు అమ్మపిలుస్తోంది.

లహరికి ఏడుపు ఆగిపోయింది.

"హమ్మయ్యా! అమ్మకి నేను గుర్తున్నాను" అనుకుంది.

"ఇవాల్టినుండీ నువ్వు బడికెళ్ళాలి! త్వరగా లే!"

లహరికి తల్లి మాటలు అయోమయంగా తోచాయి.

ఎదురింటి అన్న, పక్కింటి అక్క రోజూ స్కూలికి వెళ్ళడం చూసి తనకీ స్కూలికెళ్ళాలని పించేది.

అందుకే ఎన్నోసార్లు 'అమ్మా నేను బడికెళ్తాను" అని మారాం చేసింది. అప్పుడు అమ్మ "నువ్వింకా చిన్న పిల్లవి! కొంచెం పెద్దయ్యాక వెడుదువుగాని" అంది.

అమ్మ ఆ మాటని కొన్ని రోజులేగా అయింది! ఇంతలోనే తను పెద్దయిపోయిందా?"

"ఏమో చూడాలి" అనుకుంటూ గబగబా ఆ గదిలోని కిటికీ దగ్గరికి వెళ్ళి నిలబడింది.

అక్కడ గోడమీద లహరి హైట్ చూసారు వాళ్ళ నాన్న! గుర్తుగా పెన్సిల్‌తో గీసారు కూడా!

లహరి తలమీద చెయ్యి పెట్టి తనెంత పొడుగుందో చూసుకుంది చెయ్యి అక్కడే ఉంచి గోడకి ఎదురుగా రావాలనుకుంది.

కాని చెయ్యి కొలత ప్రాంతం నుండి జారింది.

రెండోసారీ అలాగే జరిగింది.

మూడోసారి మాత్రం గెలిచింది.

ఆశ్చర్యం వేసింది లహరికి! తను కొద్దిగా కూడా పెద్ద అవ్వలేదు.

'మరి అమ్మ తనని బళ్ళో ఎందుకు చేరుస్తోంది?'



"ఏమిటే అలా నిలబడిపోయావు? గబగబా వెళ్ళి ముఖం కడుక్కుని రా" అంది అటు కేసి వచ్చిన అమ్మ

"అమ్మా నేను. కొంచెం కూడా పెద్దవ్వలేదు తెల్సా? నెల రోజులనుండి ఇంత చిన్నగానే ఉన్నాను" అంది.

అమ్మకి లహరి మాట అర్థంకాలేదు.

"అవునమ్మా! నాన్న అప్పుడు నేనెంత పెద్దయ్యానో గోడ మీద చూపించారుగా! అంతకంటే కొంచెం కూడా పెద్దవ్వలేదు!"

మరి అప్పుడే బళ్ళో ఎందుకు చేరుస్తున్నావు?"

"నీ అల్లరికి తట్టుకోలేక బళ్ళో చేరుస్తున్నాను. నీ అల్లరికి తగ్గ శిక్ష బడే! ఇంట్లో ఉంటే నువ్వు ఆడుకోవు. నీ తమ్ముడ్ని ఆడుకోనివ్వవు. నువ్వునిద్రపోవు నిద్రపోతున్న వాడిని లేపుతావు ఏడిపిస్తావు"

"అమ్మా నన్ను బడిలో చేర్చకు" భయంగా అంది లహరి

"ఏం?"

"నిన్ననే పక్కింటి అక్క చెప్పింది స్కూల్లో చేరకముందే బావుంటుంది అని!"

"ఎందుకుట?"

"టీచర్లు కొడతారుట! బెంచీమీద నుంచోబెడతారుట!"

అమ్మకి నవ్వొచ్చినట్టుంది. కాని ఆపుకుంది.

"తమ్ముడ్ని ఏడిపించినందుకు నువ్వు తన్నులు తినాల్సిందే!

బెంచీమీద నిలబడవలసిందే!" అనేసి వంటింట్లోకి వెళ్ళిపోయింది నవ్వు దాచుకుంటూనే!

అమ్మని ఇంక బతిమాలడం వృథా అనుకుందో ఏమో' నాన్నని వేడుకుంది బడికి పంపకుంటే బుద్ధిగా ఉంటానని!'

నాన్న అసలు జవాబే ఇవ్వలేదు సరికదా పేపర్లోంచి తలఎత్తైనా చూడలేదు.

ఐనా ఇష్టా ఇష్టాలు లహరి ప్రమేయం లేకుండానే బళ్ళో చేర్చబడింది.

భోరుమని ఏడుస్తున్నా పట్టించుకోకుండా వెళ్ళిపోయారు నాన్న. టీచర్లు కాబోలు అంటేలంత ఉన్నారు.

"కాని అక్క చెప్పినట్టు వాళ్ళచేతుల్లో బెత్తాలు లేవే?!'

లహరి బెదురుగా తన క్లాసులో కూర్చుంది.

పక్క పిల్లలు పలకరించారు.

కాని వాళ్ళవైపు భయంగా చూసిందే తప్ప జవాబివ్వ లేదు.

అవును మరి అన్న చెప్పాడుగా పక్కన కూర్చునే పిల్లలు మాట్లాడుతూ మాట్లాడుతూనే పలకలతో కొడతారని బలపాలు ఎత్తుకుపోతారని!

టీచర్ లహరిని మాట్లాడించింది.

కాని లహరి తనని కానట్టు కూర్చుండి పోయింది.

టీచర్ లహరి వైపు చూస్తూ ఇలా అంది.

"ఇవాళ ఫస్ట్ డే కాబట్టి ఊరుకున్నాను. రేపటి నుండీ అంతా బుద్ధిగా ఉండాలి. పిలవగానే పలకాలి. పాఠాలు చక్కగా చదువుకుని అడిగిన ప్రశ్నలకి జవాబులివ్వాలి. అలా చెయ్యకపోతే బెంచీమీద నిలబెట్టడమో, ఎండలో నిలబెట్టడమో చేస్తాను" అంది

లహరి ఒణికి పోయింది.

'అక్క చెప్పిందిగా ఓ సారలాగే టీచరు తనని ఎండలో సూర్యుడ్ని చూస్తూ నిలబడిందట. ఆ తర్వాత కొన్నాళ్ళదాకా అక్కకి కళ్ళు నెప్పులేట! నీళ్ళు కూడా కారేవిట!"

ఆ రోజు బడినుండి ఇంటికి తీసుకువచ్చేందుకు అమ్మవచ్చింది. అమాంతంగా అమ్మ దగ్గరికి పరుగెత్తి చీరకుచ్చెళ్ళల్లో ముఖం దాచేసుకుంది లహరి.

"బడంటే ఏమిటో తెలిసినట్టుందే ముఖం పీక్కుపోయింది" అంది లహరిని దగ్గరికి తీసుకుంటూ!

"........"

"అమ్మ దగ్గరలాగ అల్లరి చేస్తే ఊరుకోరు టీచర్లు తమ్ముడిని కొట్టినట్టు పక్క పిల్లాడిని కొడితే అసలే వదిలిపెట్టరు. ఇంకెప్పుడూ అలా చెయ్యకుండా ఉండేలాగ పెద్ద పనిష్‌మెంట్ ఇస్తారు. బాగా చదువుకుని బుద్ధిగా ఉంటే గుడ్‌గర్ల్ అంటారు ప్రైజులు కూడా ఇస్తారు.

తల్లి పూర్తిచేసిన వాక్యం లహరి బుర్ర కెక్కలేదు.

మొదటి మాటే మెదడులో స్థిరనివాసం ఏర్పరచుకుంది అది కూడా అల్లరి చేస్తే పనిష్ చేస్తారని కాదు!' పనిష్ చేస్తారు బడిలో అని మాత్రమే !

నీడలు






అటుదిటు

"నువ్వు వాడేసిన చీరల్ని పాపం పన్నేసే మన సుబ్బురికి ఇస్తూండవే ధనలక్ష్మీ—" అనునయంగా చెప్పాడు పెళ్లానికి.

"ఏం? వాళ్లెట్టా వుంటోందేం? పనిదాని మీద అంతేసి ప్రేమ పుట్టుకొస్తోంది?" హూంకరించింది.

"అలా అపార్థం చేసుకోకు. నువ్వు లేనప్పుడు నీ చీరల్లో సుబ్బుల్ని చూసుకుని ఆనందిస్తానంతే" అటుదిటుగా పొరపాట్న వాగేశాడు.

—ఎ.నాగమల్లేశ్వరరావు

(కైకలూరు)

భయంగా అన్నకీ అక్కకీ చెప్పిందంతా!

"బడంటే ఏమనుకున్నావు?" అంటూ చిలవలు పలవలు చేర్చి చెప్పి మరీ బెదరకొట్టేసారు. ఎదురింటి బాబు, పక్కింటిపాప!

టీచర్ని చూస్తే చాలు వెన్నులోంచి ఒణుకు. జవాబు తెలిసినా గొంతు భయంతో పెగలకపోడం!

క్లాసు మేట్సెవర్ని చూసినా తవ వస్తువులెత్తుకుపోయే లాగ తోచడం. అందుకే లహరి మంచి విద్యార్థిని కాలేకపోయింది.

ఒక్క తంటే ఒక్క స్నేహితురాల్ని పొందలేక పోయింది.

పదో క్లాసుతో రెండేళ్ళు ఇంటర్‌లో వాలుగేళ్ళా కుస్తీ చేసి పాసైనా ఇంక శక్తిలేక ఊరుకుండిపోయింది.

టైపూ, షార్ట్ హాండూ పాసవడంవల్ల ఉద్యోగాన్ని మాత్రం సంపాదించుకోగలిగింది. కాని తను గ్రాడ్యుయేట్‌ని కాలేక పోయానని ఇప్పటికీ బాధే!

"ఏ లోకంలో ఉన్నారండీ లహరి గారు. పలకడంలేదు, లంచవరైంది" అంటూ లహరిని విసురుగా వాస్తవంలోకి లాగింది కొలీగ్ కృష్ణజ.

"మా అబ్బాయినివాళ స్కూల్లో చేర్పామండీ! వాడు బడికి వెళ్ళనని ఒకటే ఏడుపు. ఎలా ఉన్నాడో అని ఆలోచిస్తున్నాను" అన్నాను నవ్వుతూ టైపు చేసిన కాగితాలు చూస్తూనే!

ఒక్కో కాగితంలోనూ లెక్కలేనన్ని తప్పులున్నాయి.

"మళ్ళీ చెయ్యక తప్పదు" అనుకుంటూ కాగితాలు సర్దేసి టిఫిన్ బాక్స్ తీసుకుని ఆమెని అనుసరించాను. ఇద్దరం కూర్చున్నాం!

బాబోయ్ బడి అని వాళ్ళకంటే ముందు అనిపించేది. మనకండీ, మా పిల్లకి రెండో ఏడైనా రాకుండానే నోళ్ళు కట్టుకుని పొదుపు చేసాము నేమా ఆయనా బడి ఖర్చుకోసం బడి ఖర్చుకే! ఇంత పొదుపు చేయవలసి వస్తే భవిష్యత్‌లో ఎంత కట్నం ఇవ్వాలో దానికోసం ఇంకెంత పొదుపు చెయ్యాలో అని కూడా అనుకున్నాం! కాని అంత పొదుపు డొనేషన్‌కి కూడా

చాల్లేదంటే నమ్మండి! పిల్ల భవిష్యత్తు ముఖ్యం అనుకుంటూ ఎలాగో చేర్చాం! ఎంత ఫీజో! ఎన్నెన్ని పుస్తకాలో!

మునుపు నోళ్ళు కట్టుకున్నా పొదుపు చేస్తున్నామన్న తృప్తి మిగిలేది మాకు! కాని ఇప్పుడు (ఇద్దరం ఉద్యోగస్తులమైనా కూడా) నెలాఖరులో నాలుగు పూటలు కూరగాయలు కొనడానిక్కూడా పైసా మిగలటంలేదు. 'నీ ఖర్చు ఏదైనా తగ్గించుకో అంటే నీ ఖర్చు తగ్గించుకోమంటూ'' ఎప్పుడూ లేనిది మేము దెబ్బ లాడుకుంటున్నాం కూడా! ఇది చూసి మా పాప ఏమందో తెలుసాండీ!'' అడిగింది కృష్ణజ.

నేను కుతూహలంగా ముందుకు వంగాను.

''నేను పెద్దయ్యాక టీచర్ని అవ్వనమ్మా! అమ్మనే అవుతాను. అలాంటప్పుడు నాకు చదువెందుకు?'' అంది.

వింటున్న నేను ఉలిక్కి పడ్డాను.

''పిల్లల దృష్టిని చదువుమీదికి మళ్ళించవలసింది తల్లిదండ్రులూ, టీచర్లే కృష్ణజగారూ! కాని ఇద్దరూ ఉద్యోగస్తులు కావడమో వాళ్ళకి చెల్లెళ్లో తమ్ముళ్ళో ఉండడమో జరిగి తల్లిదండ్రులు పిల్లలకి చదువులమీద ఆసక్తి కలిగించే ప్రయత్నం చేయడంలేదు. దానికితోడు పిల్లలకి బడికెళ్ళే వయసొస్తోందంటేనే కన్నవారికి టెన్షన్‌గా ఉంటోంది రేపటి ఖర్చులని తలచుకుని, ప్రతీ తల్లి దండ్రులూ ఎవరైనా మీ పిల్లల్ని బళ్ళోవేస్తారా అని అడిగితే అవునండీ అల్లరి భరించలేక అలా చేసాం! స్కూల్లో అయితే వీళ్ళ ఆటలు సాగనివ్వరు అనేస్తారు.

ఇక 'బ్రతకలేక బడి పంతుళ్ళుగా వచ్చేవాళ్ళ అవస్తలు వేరే చెప్పాలా? జీతాలు తక్కువ! అది కూడా సంతకం చేయించుకున్న మొత్తాన్నివ్వరు అలాంటప్పుడు టీచర్లకి మాత్రం పిల్లలమీద ఏమంత శ్రద్ధ ఉంటుందండీ?'' అన్నాడు ఆవేశంగా!

''మా పక్కవాళ్ళ బాబు ఈ మధ్యనే స్కూల్లో చేరాడండీ? స్కూల్ నుండీ ఇంటికెంతకీ రాకపోయేసరికి వాడి అమ్మానాన్నా కంగారుపడి వెతకని చోటులేదు. పోలీసు రిపోర్ట్ ఇవ్వాలి అనుకుంటూ ఓ పార్కు కెళ్ళారు. ఆపార్కంటే ఆ బాబుకి చాలా ఇష్టంలెండి! అప్పటికి బాగా చీకటిపడిపోయి పార్కంతా సద్దుమణిగినా ఏదో ఆశ వారినటు పంపింది.

అక్కడ కూర్చునున్నాట్ట చీకట్లో! తల్లీ తండ్రిని చూసి అక్కడి నుండి పరుగెత్తడుట కూడా! బాబోయ్ నేనింటికి రాను. నన్ను బడికి పంపిస్తారు అంటూ! తర్వాత చెప్పాడుట కూడా! చీకట్లో ఉన్నా భయమనిపించలేదు. అంతకంటే బడికెళ్ళడమే భయం అని! అరే లహరిగారూ మీరేం తినడం లేదేమండీ!'' అడిగింది కృష్ణజ ఆశ్చర్యంగా!

''మీరే మనుకోకండి కృష్ణగారూ మావాడెలా ఉన్నాడోనని గాభరాగా ఉంది మా ఇంటి దగ్గరి పిల్లలు వాడిని తీసుకువస్తామన్నారని తెలిసినా తట్టుకోలేక పోతున్నాను. అదీ కాక నేనోసారి స్కూలునీ టీచర్లనీ చూడాలి. హాఫ్‌డే లీవ్ పెట్టి వెళ్ళిపోతాను'' అన్నాను.

ఆ పని పూర్తి చేసి ఉరుకులూ పరుగులతో బడికి చేరాను. దారిలోనే వాడి యూనిఫామ్‌లో ఉన్న పిల్లలు ఇళ్ళకి పోతూ కనబడి నా భయాన్ని పెంచారు.

వీడు కూడా కృష్ణజ ఇంటి దగ్గరి వాళ్ళ పిల్లాడి లాగ ఎటో పోలేదు కదా! అసలే పట్టుదల ఎక్కువ వాడికి అనుకున్నాను.

కానీ నేను చూసిన దృశ్యం నన్ను ఆశ్చర్యచకితని చేసింది. వచన్ వాళ్ళ టీచర్ చిటికెన వేలు పట్టుకుని చిరునవ్వుతో వస్తున్నాడు. ఆవిడతో ఏదో చెప్తున్నాడుకూడా!

నన్ను చూడగానే అమ్మా మా టీచర్! టీచర్ అమ్మ! అంటూ మెరిసే కళ్ళతో పరిచయం చేసాడు.

''అమ్మా! స్కూలు పనిష్‌మెంట్ కానేకాదు తెలుసా?

మా టీచర్లు నన్ను ఊరికే పనిష్ చెయ్యరు. బాగా చదవకుండా ఉంటే, అల్లరి చేస్తే ఇస్తారు. కానీ నేను బాగా చదువుతాను కనక నన్ను గుడ్ బోయ్ అంటారు. అమ్మా నాకు ఎంత మంది ఫ్రెండ్స్ ఉన్నారో? వాళ్ళంతా మంచివాళ్ళే! దొంగలుకాదు.''– గడగడా అన్నాడు వచన్.

వాళ్ళ టీచర్ స్వచ్ఛంగా నవ్వుతూ వచన్‌ని నా వైపు తిప్పి ''స్కూలు చెడ్డది కావాలంటే టీచర్లే పనిష్‌మెంట్లు ఇవ్వక్కర్లేదు మేడమ్. మమ్మీలూ డాడీలే స్కూల్ అంటే పనిష్‌మెంట్లిచ్చే ప్లేస్ అని చెప్తే చాలు. పిల్లలకి ఆ భావం కలిగించేందుకు మీరు వెచ్చించే సమయాన్ని స్కూల్ మీద మంచి అభిప్రాయం కలిగించేందుకు వెచ్చిస్తే స్కూల్ అంటే అభిమానం పిల్లల్లో నాటుకుపోతుంది. చదవాలన్న తృష్ణే పెరుగుతుంది. దానివల్ల లభించే ఫలాన్ని అందుకునేది మీరే! అంత డొనేషన్ కట్టి, నెలనెలా ఇంత ఫీజు చెల్లించే మీరు వాళ్ళని విద్యావంతులుగా చేసేందుకు ఈ మాత్రం కష్టపడలేరా?'' అంది. *

